మే 26న
సివిల్స్ ప్రిలిమ్స్
1,056 ఖాళీలు భర్తీ
మార్చి 5 వరకు దరఖాస్తులు
సెప్టెంబర్ 20 నుంచి మెయిన్స్
2024-సివిల్స్ నోటిఫికేషన్ UPSC › 10

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




తెలంగాణ హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జీలు
సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు
బదిలీపై రానున్న జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ మౌసమీ భట్టాచార్య › 10

గురువారం THURSDAY 15.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 231 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

గురువారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 6-17. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి ఉదయం 10-31 వరకు. నక్షత్రం: అశ్విని ఉదయం 9-23 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-47 నుంచి రాత్రి 8-20 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-34 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి పగలు 3-58 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-06 నుంచి తెల్లవారుజామున 5-39 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



ఖమ్మం జిల్లాలో పట్టుబడిన లారీపై 'సర్దార్' పదం.. సీఎం రేవంత్ ఫొటో



అధికారులు లారీలు పట్టుకోగానే రేవంత్ ఫొటో ఉన్న అద్దాన్ని పగులగొట్టిన డ్రైవర్

# పేరు సర్దార్ దందా జోర్దార్

రయ్..రయ్ అంటూ వందల సంఖ్యలో ఇసుక లారీలు దూసుకొస్తాయి. ఫుల్ లోడ్‌తో ఎక్కడా ఆగకుండా వెళ్లిపోతాయి. చెక్‌పోస్టులు, చెకింగ్‌లు ఏమీ ఉండవు. అలా అని ఆ లారీలకు పర్మిట్లు గట్రా కూడా ఏమీ ఉండవు. ఉండేదల్లా లారీ ముందు అద్దంపై 'సర్దార్' అనే పదం.. దాని పక్కనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో. ఆ రెండే ఈ లారీలకు నేషనల్ పర్మిట్‌లాంటి లైసెన్సులు. ఎవరైనా అనామక అధికారి ఎప్పుడైనా వాటిని ఆపి చెక్‌చేస్తే ఇక అంతే.. పై నుంచి ఫోన్ల మీద ఫోన్లు.. ఇదీ ఖమ్మం జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్న 'సర్దార్' ఇసుక దందా..

## ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా ఇసుక తరలింపు

## లారీలపై 'సర్దార్' పదం.. సీఎం రేవంత్ ఫొటో

- **ఇదే ఇసుక అక్రమార్కుల కోడ్..**
- **ఖమ్మం జిల్లాలో 17 లారీల పట్టివేత**
- **అడ్డగించిన అధికారులకు బెదిరింపులు**
- **ఓ మంత్రి పేషీ నుంచి ఆగకుండా ఫోన్లు**
- **లారీలను వదిలివేయాలంటూ హుకుం**
- **లారీల అద్దాలను పగులగొట్టిన డ్రైవర్లు**
- **వాహనాలను వదిలిపెట్టి అందరూ పరార్**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్టు ఒకవైపు సీఎం ప్రకటిస్తుంటే.. మరోవైపు సాక్షాత్తు ఆయన బొమ్మ పెట్టుకొని, లారీలపై 'సర్దార్' అని రాసుకొని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు వందలాది ఇసుక లారీలు ఇలా సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మ పెట్టుకొని ఇసుకను తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా ఇసుకను తెలంగాణకు తరలిస్తూ రూ.కోట్లు సంపాదిస్తున్నారు. ఎక్కడా › 7వ పేజీలో

# పదేండ్లు నేనే సీఎం

**ప్రజలు ఆశీర్వదిస్తే మరో 20 ఏండ్లు ఇందిరమ్మ రాజ్యం**

**కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్**



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): పదేండ్లు తానే ముఖ్యమంత్రి పదవిలో ఉండి ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే 20 ఏండ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని మాజీ సీఎం కేసీఆర్ అంటున్నారని, ఎలా వస్తారో చూస్తానని సవాల్ విసిరారు. కేసీఆర్ › 7వ పేజీలో

## తెలంగాణ తల్లికి బదులు.. రాజీవ్ విగ్రహం

సచివాలయం ఎదురుగా ఏర్పాటుకు నిర్ణయం
పనులకు సీఎం శంకుస్థాపన
కేసీఆర్ సర్కార్ నిర్ణయానికి రేవంత్‌రెడ్డి తిలోదకాలు
ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమే.. › 3
నిర్ణయం వెనక్కి తీసుకోండి
బీఆర్‌ఎస్ నేతల డిమాండ్



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే బైఠాయించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్, కడియం, సబిత, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, రాజశేఖర్‌రెడ్డి, యాదయ్య, చింతా ప్రభాకర్, మాణిక్‌రావు తదితరులు

# హోరెత్తిన అసెంబ్లీ

## కేసీఆర్‌పై సీఎం అనుచిత వ్యాఖ్యలు.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తీవ్ర అభ్యంతరం

- ఆ పదాలను రికార్డులనుంచి తొలగించాలని డిమాండ్
- మాట్లాడే అవకాశం ఇవ్వని శాసనసభ స్పీకర్
- సభనుంచి బీఆర్‌ఎస్ సభ్యులందరూ వాకౌట్
- మీడియా పాయింట్ వద్దకు వెళ్లకుండా అడ్డగింత
- అక్కడే బైఠాయించి నిరసన తెలిపిన గులాబీ నేతలు
- అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారు
- కాంగ్రెస్ సర్కారు తీరుపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) సభ్యుల నిరసనలు, నినాదాలతో అసెంబ్లీ ప్రాంగణం బుధవారం హోరెత్తింది. సభలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఉపయోగించిన అభ్యంతరకర పదజాలంపై మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని అడిగినా స్పీకర్ నిరాకరించడంతో బీఆర్‌ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడటానికి వెళ్తున్న బీఆర్‌ఎస్ సభ్యులను వందలమంది మార్షల్స్, పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా › 2వ పేజీలో

## నాకు బాధ్యత ఇవ్వండి.. మరమ్మతు చేసి చూపిస్తా



కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌కు హరీశ్ సై
కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు..ప్రాజెక్టుల సమాహారం › 3
బురద రాజకీయాలు మాని పునరుద్ధరణ చేపట్టాలని సర్కారుకు సూచన



## గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

ఉచిత బస్సు స్కీంతో ఆటో నడవక ఆర్థిక ఇబ్బందులు
కిస్తీలు కట్టలేక మనస్తాపం
మెదక్ జిల్లాలో ఘటన
› 3

## గురుకుల అభ్యర్థులతో సర్కారు చెలగాటం

**డీఎల్, జేఎల్ నింపకుండా పీజీటీ పోస్టుల భర్తీకి సిద్ధం**
**నిబంధనలకు విరుద్ధంగా పీహెచ్‌సీ కోటా నియామకం**
**క్యాటగిరీల వారీగా జాబితా ప్రకటించని ట్రిబ్**
**ఎంపిక మొదలు తుది జాబితా వరకూ గోప్యతే**
**పోస్టింగులు లేకుండా ఆర్డర్ కాపీలే అంటూ హడావుడి**
**నేడు సీఎం చేతులమీదుగా నియామకపత్రాల పంపిణీ**
**ఆందోళనలో అభ్యర్థులు.. నేడు ధర్నాకు సమాయత్తం**
› 8

# 420 హామీలకు నిధులెట్లా తెస్తరు?

**కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ₹53 వేల కోట్లు సరిపోవు**

రుణమాఫీ, అభయహస్తం, నిరుద్యోగభృతి ఎక్కడ?
మహిళలకు 2,500 ఆర్థిక సహాయం సంగతేంటి?
కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి ఎలా తొలగిస్తారు?
అమరవీరుల స్మారకం, అంబేద్కర్ విగ్రహం కేసీఆర్ ఆనవాళ్లే.. వాటిని కూడా తొలగిస్తారా?
అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో కడియం ధ్వజం



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన 420 హామీల అమలుకు నిధులు ఎలా తెస్తారో చెప్పాలని బీఆర్‌ఎస్ సభ్యుడు కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులు, ఎన్నికల హామీల ఖర్చులకు పొంతనే లేదని, ఈ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు ప్రజలపై పన్నుల భారం వేస్తారా? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, ఎస్సీలకు అభయహస్తం, నిరుద్యోగభృతి, మహిళలకు నెలకు రూ.2,500 సహాయం, నిరుద్యోగ భృతి తదితర అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదని ధ్వజమెత్తారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై బుధవారం శాసనసభలో › 2వ పేజీలో



సిద్దిపేట కలెక్టరేట్ సమీపంలో ఆగిన పశువైద్య కళాశాల భవన నిర్మాణ పనులు (ఫైల్)

## సిద్దిపేట వెటర్నరీ కళాశాలపై సీఎం కన్ను!

**కొడంగల్ నియోజకవర్గానికి తరలించే ప్లాన్**
**రూ.100 కోట్ల నిధులు మళ్లించే యత్నం**
**సిబ్బంది నియామకాలు ఆపిన రాష్ట్ర సర్కారు**
**అభివృద్ధి పేరుతో కొడంగల్‌కు కోట్ల నిధులు**

సిద్దిపేట, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సిద్దిపేట వెటర్నరీ కళాశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కన్ను పడింది. దానిని తన నియోజకవర్గానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కళాశాల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా, దీనికి కేటాయించిన రూ. 100 కోట్ల నిధులను మళ్లించాలని సంబంధితశాఖకు సీఎం ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. హరీశ్‌రావు విజ్ఞప్తితో కేసీఆర్ ప్రభుత్వం సిద్దిపేట కలెక్టరేట్ సమీపంలో పీవీ నరసింహారావు › 7వ పేజీలో

## బీఆర్‌ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు





**కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌యాదవ్**
**అనూహ్యంగా అనిల్ పేరు.. సీనియర్లకు షాక్**
**నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు** › 2







# వెనక్కి తగ్గేది లేదు!

రెండో రోజూ అన్నదాతల 'చలో ఢిల్లీ' మార్చ్
పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉద్రిక్తత
రైతులపై టియర్‌గ్యాస్ ప్రయోగించిన పోలీసులు
నేడు కేంద్ర మంత్రులతో అన్నదాతల చర్చలు › 10
రేపు గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన ఎస్కేఎం

# 123 మార్కెట్ కమిటీలు రద్దు

త్వరలో 197 కమిటీలకు కార్యవర్గం
ప్రతి కార్యవర్గంలో 18 మంది సభ్యులు
మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 14(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీలను రద్దు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న 123 మార్కెట్ కమిటీలు రద్దయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 197 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు త్వరలో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పూర్వవైభవం తెచ్చే దిశలో ప్రభుత్వం కమిటీలకు సహాయ సహకారాలు అందజేస్తుందని చెప్పారు. కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి మార్కెట్ కమిటీ కార్యవర్గంలో మొత్తం 18 మంది సభ్యులు ఉంటారని (ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో కలిపి), 12 మంది నామినేటెడ్ సభ్యులు, ఇద్దరు అధీకృత వ్యాపారస్తులు (లైసెన్స్డ్ ట్రేడర్స్) మిగిలిన నలుగురు ఎక్స్‌అఫీషియో సభ్యులు ఉంటారని తెలిపారు. పాలకవర్గ పదవీకాలం రెండేండ్లు ఉంటుంది. దీనికి అదనంగా రెండుమార్లు ఆరు నెలల చొప్పున గడువు పొడిగించే అవకాశం కల్పించారు.

